విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

అర్జీలను తక్షణమే పరిష్కరించండి

కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లి : జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించి వారికి మెరుగైన పరిష్కారం అందించడానికి జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం తాడేపల్లిలోని శుభమస్తు కళ్యాణ మండపంలో నిర్వహించిన మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎంటీయంసీ కమిషనర్ నిర్మల్ కుమార్‌లతో కలసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మండల పరిధిలోని ప్రజలు వివిధ సమస్యలపై 65 అర్జీలను అందించగా, అర్జీలను పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రజలు తమ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ 1902కు కాల్ చేసిన పిదప సదరు ఫిర్యాదు జేకేసీ పోర్టల్‌లో నమోదు కావడం జరుగుతుందన్నారు. ఆ మేరకు సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరిశీలించి సహేతుకంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ మండలంలో మొత్తంగా 197 అర్జీలు వివిధ సమస్యలపై ప్రజల నుండి అందగా, 127 అర్జీలపై ప్రజలు సంతృప్తి స్థాయిలో ఉన్నాయని, 70 అర్జీలపై ప్రజలు అసంతృప్తి స్థాయిలో ఉన్నాయన్నారు. తాడేపల్లి మండల ప్రత్యేక అధికారి (డిఎఫ్ఒ) మహబూబ్ బాషా, పీడీ డీఆర్డీఏ హరిహర నాథ్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని మహిళా బాలల గ్రంథాలయం నందు ఏర్పాటు చేసిన 'పుస్తక ప్రదర్శన'ను న్యాయవాది (సమాజ సేవ) ఎం.మృత్యుం జయ రావు బుధవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన డ్రాయింగ్ పోటీలలో ఎస్‌కెఏపీఎస్ స్కూల్, పీఎంసీ స్కూల్, లోటస్ హైస్కూల్, జీఎస్ఆర్ స్కూల్ నుంచి 104 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారులు బి.శకుంతల, పి.సత్య శిరీషల పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీలక్ష్మి, ఏవీకె సుజాత, గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి, పి.సుధాకరరావు, పాఠకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని పోలిపల్లి గ్రామానికి చెందిన మాగులూరి రాంబాబు (28) అనారోగ్యంతో ఈ నెల 11వ తేదీన మృతి చెందాడు. మృతునికి వైఎస్ఆర్ బీమా ఉన్నందున భార్య మనీషకు సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ పాదం విజయకుమార్, ఆ గ్రామ సర్పంచ్ దేశం శ్రీనివాసరెడ్డి సమక్షంలో మట్టి ఖర్చు నిమిత్తం రూ.10వేలు నగదును అందజేశారు. ఎంపీటీసీ నామసాని ఆంజనేయులు, పంచాయతీ సెక్రెటరీ అంబారావు, గ్రామ పెద్దలు గౌరి వెంకటరెడ్డి, పాల్వాయి అంజిరెడ్డి, దేశం వెంకటరెడ్డి, పాస్టర్ మాగులూరి చంద్రపాల్ పాల్గొన్నారు.

ఘనంగా సహకార బ్యాంక్ వారోత్సవాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : స్థానిక జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు నందు 70వ సహకార వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి షేక్.రహంతుల్లా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార వ్యవస్థకు వెన్నుదన్ను నిలుస్తున్నాయని, కోల్డ్ స్టోరేజ్‌లు, పెట్రోల్ బంక్‌లు, జన ఔషధీ షాప్స్, మల్టీ పర్పస్ గోడౌన్స్, కామన్ సర్వీస్ సెంటర్స్, వాటర్ ప్లాంట్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గ్యాస్ గోడౌన్స్ మొదలైన ఆర్థిక పరపతి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి టి. రజిని సహకార సూత్రాలను తెలియజేశారు. అనంరం సహకార ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ మేనేజర్ ఎంఎస్.కోటి రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నందిరాజుపాలెం పీఏసీఎస్ చైర్మన్ భద్రయ్య, పాకాలపాడు సీఈఓ సాయిబాబు, ముప్పాళ్ళ పీఏసీఎస్ సీఈవో పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా ఫిరంగిపురం శాఖా గ్రంధాలయంలో బుధవారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాస రచన పోటీల కార్యక్రమం జరిగింది. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులు విధిగా పాల్గొని గ్రంథాలయాలయంలో పుస్తక పఠనం చేసి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయ ఇన్‌చార్జి పెరికల జేమ్స్‌బాబు కోరారు. విజేతలైన వారికి 20వ తేదిన బహుమతులు ప్రధానం చేయబడతాయని చెప్పారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో లైబ్రరి సిబ్బంది, సైదా సాహేబ్, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం : కత్తెర సురేష్

విశాలాంధ్ర-తాడికొండ: రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నది వైసిపి ఉద్దేశమని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. లాం గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది. గ్రామంలో మూడు చోట్ల మంచినీటి బోర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిమట పున్నారావు, ఈవో ఆర్ డివెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి ప్రభుత్వ విధానాల వల్ల గ్రంథాలయాలు నిర్వీర్యమై పోయాయని, ఈ నేపధ్యంలో గ్రంథాలయాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మేరకు బుధవారం అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యధిక గ్రంథాలయాలలో చదువరులకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, సరైన వసతి, ఫర్నిచర్, పుస్తకాలు అందుబాటులో ఉండటం లేదన్నారు. 5000 జనాభాకు ఒక గ్రంథాలయం ఉండాలని గ్రంథాలయ చట్టం చెబుతున్నా ఆచరణలో అది అమలు కావడం లేదు సరి కదా ఉన్న గ్రంథాలయాలు మూసివేసే పరిస్థితి నేడు ఉందని, ఇది బాధాకరమన్నారు.

జగనన్న ప్రగతి పదం

జనుల అభివృద్ధి - సంక్షేమ రథం

విశాలాంధ్ర, తెనాలి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటి విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18న విజయవాడలో జరగనున్న జగనన్న ప్రగతి పథం ర్యాలీ పోస్టర్లను తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివ కుమార్ బుధవాం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఏ సమస్యలు లేకుండా సమసమానత్వ భావనతో సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో జీవించాలన్నదే ముఖ్యమంత్రి జగన్ అభిమతమని తెలిపారు. ప్రజలు జగనన్న ప్రగతి పథం జనుల అభివృద్ధి - సంక్షేమ రథం ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయా లన్నారు. కార్యక్రమంలో మాదాసు కిరణ్, నాలాది ప్రభాకర్, కె.శ్రీకా ంత్ రెడ్డి, దాసరి శ్రీకాంత్, షేక్ అబ్దుల్ సలాం పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు: ప్రజలందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం, మానసిక ప్రశాంతత, మేధాశక్తి పెరుగుతుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెదనందిపాడు బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ కిషోర్ తెలిపారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుధవారం పెదనందిపాడు, శాఖా గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. గ్రంథాలయంలోని పుస్తక ప్రదర్శనను నిర్వహించుట జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కిషోర్ మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞానాన్ని పెంచి, మంచి ఆలోచనలను పంచుతాయని, పుస్తకాలు తండ్రివలె ఆదేశిస్తాయని, తల్లి వలే లాలిస్తాయని, గురువు వలే బోధిస్తాయని, మిత్రుని వలె ఆదుకుంటాయని తెలిపారు. అశోక హైస్కూల్ కరస్పాండెంట్ పోపూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలు గురువులకు బోధనలో, విద్యార్థులకు మెరుగైన అభ్యసనలో తోడ్పడతాయని, పుస్తకాలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, మంచి అలవాట్లను పెంచుతాయని తెలిపారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు మానవ జీవిత రూపు రేఖల్ని మార్చే అద్భుత శక్తి కలవని పేర్కొన్నారు. ప్రజలందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు, కొర్రపాటి సుహాసిని, అన్నలదాసు విజేందరావు, మంజుల పాల్గొన్నారు.

కృష్ణా జలాలపై గెజిట్‌ను ఉపసంహరించుకోవాలి

సీపీఐ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెదకాకాని : కేంద్రం ప్రభుత్వం కృష్ణా జలాలపై విడుదల చేసిన గెజిట్‌ను ఉప సంహరించాలని భారత కమ్యూ నిస్టు పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు బుధవారం పెదకాకాని సీపీఐ కార్యాలయం నందు గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 20, 21 తేదీలలో విజయవాడలో ధర్నా చౌక్ వద్ద 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కృష్ణా జలాల పున: పంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పద్ధతుల్లో ఉందని, ఈ నేపథ్యంలో గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, వెనిగండ్ల గ్రామ సీపీఐ కార్యదర్శి బుల్లా బాబురావు, వ్యవసాయ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రెంటాల మోజేష్ బాబు, దుర్గంకోట్లు నౌడు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, గజ్జల శ్రీనివాసరావు, బుల్లా వీరయ్య, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

వాయుగుండం ప్రభావం... ఆందోళనలో పత్తి రైతులు

విశాలాంధ్ర-తాడికొండ: వాయుగుండం ప్రభావంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది రైతులు 7453 ఎకరాలలో పత్తిని సాగు చేస్తున్నారు. పంట చేతికొచ్చింది. పత్తి తీస్తున్నారు. ఇటీవల గడిచిన రెండు మాసాలుగా వర్షాలు కురవకపోవడంతో పంట బెట్టకు వచ్చి ఉన్న పత్తి పగిలింది. కూలీలు కిలోల పత్తి తీస్తున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఎకరాకు 15 నుండి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పంట దిగుబడి తగ్గింది. ఇటీవల క్వింటా పత్తి రూ.6600లకు ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు. గడచిన వారం రోజుల క్రితం కురిసిన వర్షానికి పంట దెబ్బతింది. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ధర వెయ్యి రూపాయలు తగ్గింది. మరో పర్యాయం వర్షాలు వచ్చే పరిస్థితి ఉండటంతో పంట దెబ్బతింటుందని నాణ్యత లోపంతో పత్తి ధర తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పంట సైతం అక్కడక్కడ ఎత్తుకొచ్చింది. గాలులకు పంట నేల వాలింది. వరి రైతులు సైతం ఒకెంత ఆందోళనకు గురవుతున్నారు.

సామాజిక బాధ్యతతో మాదక ద్రవ్యాల వినియోగాన్ని నివారించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : నగరలోని నవ జీవన్, బాల భవన్ ఆధ్వర్యంలో మంగళగిరి లోని పార్క్ రోడ్‌లోని హోలీలార్డ్ పెంతికోస్తు చర్చి ప్రాంగణంలో చర్చి సంఘ పాస్టర్స్‌కు మాదక ద్రవ్యాలు సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ సామజిక బాధ్యతతో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాలన్నారు. నేడు విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలైపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కో-ఆర్డినేటర్ ప్రియాంక మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు సోషల్ మీడియా కీడు ఎక్కువగా చేస్తుందని, మత్తు పదార్థాలు మనకి ప్రస్తుత కాలంలో అన్ని ప్రదేశాలలో అందుబాటులో ఉండటం దుర్మార్గమన్నారు. నూజివీడు మండలం పొనసనిపల్లిలో ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ ఏర్పాటు చేసిన బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయని, ఈలాంటి సమస్యలతో ఉన్న విద్యార్థులకు, యువత 9490 492020 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కో-ఆర్డినేటర్ బి.రమేష్ చర్చి పాస్టర్ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గుంటూరు ప్రతి ఒక్కరి బాధ్యత : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్వచ్ఛ గుంటూరు ప్రతి ఒక్కరి భాధ్యత అని, గార్బేజ్ ఫ్రీ సిటి లక్ష్యంగా ప్రజా భాగస్వామ్యంతో కృషి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ చాంబర్ లో ప్రజారోగ్య విభాగ, ఇంజినీరింగ్ అధికారులతో నగరంలో పారిశుధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ, తరలింపులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనులు పక్కాగా జరగాలని, కార్మికులు, శానిటేషన్ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు మరింత భాధ్యతగా పిన్ పాయింట్ ప్రకారం విధులు నిర్వహిస్తే స్వచ్ఛ నగరంగా గుంటూరు మారుతుం దన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఇంటింటి చెత్త సేకరణ ద్వారా వ్యర్థాలను రోడ్ల పై, కాల్వల్లో వేయకుండా కృషి చేస్తే గుంటూరు గార్బేజ్ ఫ్రీ సిటి అవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో జీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి శాఖాగ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 2వ రోజు పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు శతక పద్యాల పోటీలు నిర్వహించారు. భూగోళము, సైన్సు, టెక్నాలజీ, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర పుస్తకాలు ప్రదర్శించామని గ్రంథాలయ శాఖ అధికారిణి కావూరి రమాదేవి తెలిపారు. శతకపద్యాల పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. గెలిచిన విద్యార్థులకు 20వ తేదీ ముగింపు సభలో బహుమతులు అందజేస్తామని చెప్పారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మొవ్వా సత్యనారాయణ పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. కార్యక్రమంలో వి.భీమేశ్వరప్రసాద్, ఇ.ఎల్.వి. అప్పారావు, వాకా పేరిరెడ్డి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్చియార్డ్‌లో మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నియమనిష్టలతో...నిత్య శరణు ఘోషలతో...శరీరాన్ని, మనసుని అదుపులో ఉంచుకుని అకుంఠిత దీక్ష పూనిన వారికి తప్పకుండా హరిహరసుతుని రక్ష లభిస్తుందని ప్రభుత్వ విప్, మిర్చియార్డు వరసిద్ధి వినాయక దేవస్థానం ఫౌండర్, చైర్మన్ లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. హరిహరులిద్దరికీ ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో అయ్యప్ప స్వామిని అత్యంత భక్తి శ్రద్ధలతో సేవించిన ఫలితంగా యావత్ సమాజం సుఖశాంతులతో వర్ధిల్లుతుందని ఆయన తెలిపారు. గుంటూరు మార్కెట్ యార్డులో వేంచేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఆవరణలో... మాలధారణ అయ్యప్ప స్వాములకు సద్ది వితరణ కార్యక్రమాన్ని లేళ్ళ అప్పిరెడ్డి బుధవారం ప్రారంభించారు. మిర్చి ఫ్యామిలీ, దేవస్థానం కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 45 రోజుల పాటు సాక్షాత్తూ అయ్యప్ప స్వామి స్వరూపాలైన మాలధారణ స్వాములు షడ్రసోపేతమైన అన్నప్రసా దాలు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్చియార్డు వైస్ చైర్మన్ షేక్ సుభాని, డైరెక్టర్లు కొత్తపల్లి శివసాంబిరెడ్డి, దాసు, బాల వెంకటరెడ్డి, కొత్తపేట సతీష్, మిర్చియార్డు సెక్రటరీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, వరసిద్ధి వినాయక దేవస్థానం ఆలయ కమిటీ నిర్వాహకులు, మిర్చి ఫ్యామిలీ మెంబర్స్ కుర్రి సాంబిరెడ్డి, యలమంచిలి పుల్లారావు, కొత్తూరి సుధాకర్, లేళ్ళ పెద్ద అప్పిరెడ్డి, కొత్తూరి సుధాకర్, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, పాదిలి శ్రీనివాసరావు, టీవీ పవన్ కుమార్, గోపు శ్రీనివాసరెడ్డి, కార్మిక నేత ఎం.శ్రీనివాసరెడ్డి, బొలిశెట్టి వెంకట రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

వైసీపీ దుర్మార్గాల మీద ఉమ్మడిగా పోరాడుతాం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో జరుగుతున్న వైసిపి దుర్మార్గాలపై ఉమ్మడిగా పోరాడతామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ కోవెలమూడి రవీంద్ర, జనసేన నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ-జనసేన నేతల ఆత్మీయ సమావేశం కోవెలమూడి రవీంద్ర (నాని), బోనబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి అజెండా మీద చర్చ జరిగింది. ఉమ్మడిగా భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటికి ప్రచారాన్ని టీడీపీ జనసేన నాయకులు సమన్వయ ముతో నిర్వహించడం, బూత్‌ల వారీగా ఓటర్ల జాబితా వెరిఫికేషన్, ప్రభుత్వ వైఫల్యాల మీద చర్చ, రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగం, కరువు పై సమావేశంలో చర్చించారు. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ టీడీపీ జనసేన ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకోని ముందుకు వెళ్తున్నాము. బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయంతో జగన్ గుండెల్లో రైళ్లు పరిగెత్తయి. గాదె వెంకటేశ్వరావు టీడీపీ జనసేన రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు టీడీపీ జనసేన ఉమ్మడిగా పోరాడబోతుంది. టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, జనసేన నగర అధ్యక్షుడు నేరళ్ల సురేష్ మాట్లాడుతూ నగరంలో టీడీపీ-జనసేన ఉమ్మడి కార్యక్రమాలను ఇరుపార్టీల సమన్వయముతో నిర్వహిస్తామన్నారు.

CHANGE OF NAME

I, Durgambika Naraharisetti (Old Name), W/o S.Sriram Chakravarthi, residing at # 12-468/1/5, Flat No.101, Citadel Residency, Opp. Chaitanya Homes, Bypass Road, Revenue Ward-12, Tadepalli, Guntur. AP. I have changed my name to **Sammeta Ambica (New Name).** Hence forth I will be known as **SAMMETA AMBICA**

CHANGE OF NAME

I, **MOHAMMED RAHEMAN** (Old Name), S/o. MOHAMMED ISUB, R/o. D.No. 18-19-64, Bara Imam Panja Street, Guntur - 522003, Guntur District, Andhra Pradesh, have changed my name to **MOHAMMED FAZALUL RAHAMAN.** Hereafter my name is known as **MOHAMMED FAZALUL RAHAMAN.**

CHANGE OF NAME

I, **SHAIK RAZIYA BEGUM** (Old Name), W/o. AHMED BASHA, R/o. D.No.13-6-31, Pothuri Vari Thota 5th Lane, Guntur - 522001, Guntur District, Andhra Pradesh, have changed my name to **SHAIK RAJIYA.** Hereafter my name is known as **SHAIK RAJIYA.**

KALLAM TEXTILES LIMITED
CIN-L18100AP1992PLC013860
NH-5, Chowdavaram, GUNTUR - 522 019.
Ph: 0863 - 2344010, 16 Fax: 0863-2344000,
E-mail Ids: corp@ksml.in & accsp@ksml.in
GSTIN: 37AAACK9363M1ZY

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30th SEPTEMBER, 2023

Rs.in Lakhs.except per share data

PARTICULARS	Quarter Ended			Half Year Ended		Year Ended
	30.09.2023	30.06.2023	30.09.2022	30.09.2023	30.09.2022	31.03.2023
	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
Total income from operations (net)	11137.45	11589.32	10229.99	22726.77	21689.71	41286.99
Net Profit/(Loss) for the period (Before after tax, exceptional)	(1206.50)	(1109.32)	(1305.03)	(2315.82)	(786.58)	(2241.85)
Net Profit/(Loss) for the period (Before after tax and other)	(1206.50)	(1109.32)	(1505.10)	(2315.82)	(986.65)	(3083.40)
Net Profit/(Loss) for the period (After tax and other)	(798.26)	(731.15)	(1034.75)	(1529.41)	(704.98)	(2129.18)
Total Comprehensive income/(Loss) for the period	(785.92)	(718.81)	(1022.41)	(1504.74)	(680.31)	(2049.42)
Equity Share Capital	1056.21	1056.21	1056.21	1056.21	1056.21	1056.21
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)						7571.50
Earnings Per Share (EPS) (of 2/- each)						
a) Basic & Diluted EPS before extraordinary items	(1.51)	(1.38)	(2.02)	(2.90)	(1.50)	(4.23)
b) Basic & Diluted EPS after extraordinary items	(1.51)	(1.38)	(2.02)	(2.90)	(1.50)	(4.23)

Note: The above mentioned results are an extract of the detailed format of Unaudited Financial Results for the Quarter and Half Year ended 30th Sept, 2023 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of Unaudited Financial Results for Quarter and Half Year ended 30th Sept, 2023 are available on the Stock Exchange website. (www.bseindia.com) and the Company's Website (www.ksml.in)

Place : Chowdavaram
Date : 14-11-2023

For Kallam Textiles Limited
Sd/- P. Venkateswara Reddy
(Managing Director)
DIN : 00018677

'సుమేధ'లో బాలోత్సవ్ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏటి అగ్రహారం లోని ఎంఎన్ఆర్ కన్వెన్షన్‌లో సుమేధ హైస్కూల్ బాలోత్సవం-6 ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గత నెల రోజులు క్రితమే బాలల దినోత్సవాన్ని సుమేధ బాలోత్సవ్-6 పేరున మెదలు పెట్టి బాల బాలికలకు గేమ్స్, స్పోర్ట్స్, లిటరరీ, కల్చరల్ మొదలగు 33 ఈవెంట్స్‌లో పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి 3000 బహుమతులను ప్రథమ, ద్వితీయ, తృతీయ విభాగంలో అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ పిల్లలు వైద్యుడు శ్రీ కాంత్ రెడ్డి, కంటి వైద్యురాలు స్వర్ణలత విచ్చేసారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమయ పాలన, ఒత్తిడి మధ్య ఎలా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యాన్ని అధిగ మించాలని వివరించారు. డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఇంత విజయవంత మవడానికి కారణమైన విద్యార్థులు, వారి తల్లి దండ్రులను అభినందించారు.

క్రీడల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థినులు కబడ్డీ క్రీడా పోటీలో తమ ప్రతిభను కనబరిచారు. 'ఆచార్య నాగార్జున యూనివర్శిటీ పరిధిలో ఉన్న చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో అంతర్ కళాశాల స్థాయి పోటీలలో ఏర్పాటు చేసిన కబడ్డీ క్రీడల్లో సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థినులు నాల్గవ స్థానంలో గెలుపొందారు. కళాశాల ప్రిన్సిపాల్ రె.డా.సిస్టర్ పి.ఫాతిమారాణి గెలుపొందిన విద్యార్థినులను, ఫిజికల్ డైరెక్టర్, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లు అయిన జి.బాలశౌరెడ్డి, కె.సుస్మితలను అభినందించారు. చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా ప్రోత్సాహ పరుస్తున్నటువంటి కళాశాల ప్రిన్సిపాల్‌కి గెలుపొందిన విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపి హర్షాన్ని వ్యక్తం చేశారు.

సద్గుణాల రాముడిగా ఎదగాలి

విశాలాంధ్ర, తెనాలి : ప్రతి జీవి పుట్టుకతోనే రుణగ్రస్తులై జన్మిస్తారని, జన్మించిన ప్రతి వ్యక్తీ రాముని లా పదహారు సద్గుణాలు అలవరుచుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఎంచుకొన్న వృత్తిలో నూరుశాతం శ్రద్ధ, ఏకాగ్రతతో పని చేయాలని విశ్రాంత చీఫ్ విజిలెన్స్ కమీషనర్ కె.వి.చౌదరి అన్నారు. బుర్రిపాలెం రోడ్డు, వివేకా సెంట్రల్ స్కూల్ ఆడిటోరియంలో పావులూరి ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఆదర్శ దంపతుల పురస్కార సభలో ఆయన మాట్లాడారు. తల్లిరుణం, తండ్రి రుణం, ఆచార్య రుణం, సమాజ రుణం, ప్రకృతి మాత రుణం అనే పంచరుణాలు తీర్చి రుణవిముక్తులు కావాలని చెప్పారు. సభకు వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డా.రావిపాటి వీరనారాయణ అధ్యక్షత వహించారు. మాజీ గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం కె.వి.చౌదరికి ట్రస్టు తరుపున పురస్కారాన్ని అందించారు. గుంటూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ వి.నాగరాజ్యలక్ష్మి ధార్మిక ఉపన్యాసం చేశారు. పాతూరి మాట్లాడుతూ కనిపెంచిన తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు, విలువలు, ప్రపంచానికే ఆదర్శమని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రామినేని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆధ్యాత్మిక వేత్త బొల్లినేని సత్యనారాయణ, సాంఘీక గైనకాలజిస్టు సేవాతత్పరురాలు డా.డి.శారదలకు ఆత్మీయ సత్కారం చేశారు. ట్రస్టు నిర్వాహకులు పావులూరి శ్రీనివాసరావు, భానుమూర్తి, ట్రస్టు ఉద్దేశ్యాలను తెలియజేశారు. అతిథులను శాలువాలు, నూతన వస్త్రాలతో సత్కరించారు. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో భక్త ప్రహ్లాద నృత్యరూపకం ప్రదర్శించారు. కార్యక్రమంలో జ్యోతి, మురళి, రాంబాబు, రాగూర్, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

వైసీపీ నాయకుల సేవలో అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-పొన్నూరు : వైఎస్సార్ పార్టీ బెదిరింపు ధోరణిలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పార్టీ సేవలో నిమగ్నమయ్యారని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆరోపించారు. బుధవారం పొన్నూరు తెదేపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సాధికార యాత్ర పేరుతో దోపిడీలను కప్పిపుచ్చుకునేందుకు ప్రచార ఆర్భాటాలు మినహా ఒరిగిందేమీ లేదని ధూళిపాళ్ల ఎద్దేవ చేశారు. ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
రీజనల్ ఆఫీస్, హైదరాబాద్. నం.157/6, మొదటి అంతస్తు, సిహెచ్ఎఐ కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500 009.

[నిబంధన 8 (1) చూడుము]
స్వాధీనత ప్రకటన
(స్థిరఆస్తి కొరకు)

సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం -2002 కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబం ధన 3తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత ఎం/ఎస్. శ్రీ దత్తసాయి కాటన్ ట్రేడర్స్ దాని యజమానికి ప్రాతినిథ్యం వహిస్తున్న శ్రీ సూరె అశోక్‌కుమార్ మరియు హామీదారు శ్రీమతి సూరె యామిని, ఇద్దరూ నివసించునది: 13-4-145, ఫ్లాట్ నం.1ఐ, రాజ్ టవర్స్, కృష్ణనగర్, 2వ లేన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, మరియు 3-28-1/సి, జూటిమిల్ రింగ్ రోడ్డు, గార్డెన్స్ పెట్రోల్ బంక్ వద్ద, మెయిన్ రోడ్డు, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006 వద్ద కూడా. వీరికి నోటీసులో ప్రస్తావించబడిన విధముగా భవిష్యత్తు వడ్డీ మరియు వ్యయాలతో 12.01.2023 నాటికి ఎం/ఎస్. శ్రీ దత్తసాయి కాటన్ ట్రేడర్స్ ఖాతాలో పరపతి సౌకర్యాలకు సంబంధించి రూ.73,99,518.22 (డెబ్బై మూడు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయల ఇరవైరెండు పైసలు మాత్రమే) లను సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ చట్టంలోని సెక్షన్ 13(2) కింద తేది.13.01.2023 న డిమాండ్ నోటీసులు జారీ చేయడమైనది.

సదరు బకాయిల మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని నిబంధన 8తో చదివే చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్-4 కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న ఆస్తులను భౌతికంగా నవంబరు 15, 2023 న స్వాధీన పరచుకున్నందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో వి ఒప్పందమైనా భవిష్యత్తు వడ్డీ మరియు దానిపై వ్యయాలతో 30.09.2023 నాటికి ఎం/ఎస్. శ్రీ దత్తసాయి కాటన్ ట్రేడర్స్ ఖాతాలో పరపతి సౌకర్యాలకు సంబంధించి రూ.83,18,173.87 (ఎనభైమూడు లక్షల పద్దెనిమిది వేల నూట డెబ్బైమూడు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) లకు గాను ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ చార్జికిలోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు అందుబాటులో వున్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిర ఆస్తి వివరాలు

సూరె అశోకకుమార్ సొంతంగా కలిగియున్న ఆస్తి: గుంటూరు జిల్లా, పెదపలకలూరు గ్రామ పరిధి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, పలకలూరు రోడ్డు, శ్రీ లక్ష్మీ వెంచర్ (జనచైతన్య హౌసింగ్), నం.364/సి, ప్లాట్ నం.164లో ఇప్పుడున్నవి, భవిష్యత్తులో వచ్చే అన్ని నిర్మాణాలు, అనుభవ హక్కులు & మెరుగుదలలతో పాటు 376 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం యావత్తు. నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తేదీ: 01.10.2020 నాటి గిఫ్ట్ డాక్యుమెంట్ నెం.4046/2020 లో మరింత విపులంగా వివరించబడింది. హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మార్కండేయులు ఆస్తి, తూర్పు: ప్లాట్ నం.165, పడమర: రోడ్డు.

తేదీ : 15-11-2023
ప్రదేశం : గుంటూరు జిల్లా

సం/-అధీకృత అధికారి
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఉన్నతంగా ఎదిగేందుకు ప్రయత్నించాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : బాల బాలికలు ఉన్న హక్కులు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతమైన స్థితికి ఎదిగేందుకు ప్రయత్నించాలని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్తయ్య పిలుపునిచ్చారు. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కట్టమూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కల్పించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ బాల్యంలో పెళ్లిళ్లు భావితరాలకు ఉరితాళ్ళు, బాల్య వివాహాలు అంతం చేద్దాం, భారత ప్రభుత్వం చట్ట ప్రకారం ఆడపిల్లలకు 18 సంవత్సరాలు లోపు, మగ పిల్లలకు 21 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారికి పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరం అని పిల్లలు బాగా చదువుకొని ఉద్యోగాలు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూలు టీచర్స్ నాంచారయ్య, సాంబశివరావు, సదాశివరావు, పిడి శివరయ్య పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-శావల్యాపురం : మండల యూటీఎఫ్ శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక వినుకొండ యూటిఎఫ్ ప్రధాన కార్యాలయంలో యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సురేష్, అధ్యక్షులుగా గుడ్లూరి ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా అల్లి చిన్న కోటేశ్వరరావు, సహాయ అధ్యక్షులుగా రవికుమార్, మహిళా సహాయ అధ్యక్షులుగా కళ్యాణి, ట్రెజరర్‌గా యాకుబ్‌ని ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రామకోటేశ్వరరావు, కోటేశ్వరరావు ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి చిన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం బలవంతంగా తీసుకొచ్చిన గ్యారెంటీ పెన్షన్ విధానం ఉపాధ్యాయులందరూ వ్యతిరేకిస్తున్నారని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అలాగే పెండింగ్ బకాయిలైన పీఆర్సీ అరియర్లు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన అధ్యక్షులు ప్రసాదు మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీతాలు సకాలంలో చెల్లించటం లేదని, ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ లోన్లు కూడా సకాలంలో ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రవిబాబు, అజయ్ కుమార్, సీనియర్ నాయకులు అప్పరాజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు స్వాగతం పలికేందుకు తరలివెళ్లిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-దుర్గి : పల్నాడు ప్రాంతం వరికపూడిశెల ఎత్తి పోతల పథకం శంకుస్థాపనకు మాచర్ల గడ్డకు బుధవారం వస్తున్న రాజన్న బిడ్డకు స్వాగతం చెప్పేందుకు ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం పెద్దబాయి, సర్పంచిలు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో కార్యకర్తలు, మహిళలు భారీగా తరలి వెళ్ళారు. మండలం నుంచి ఆర్టీసీ బస్సులు-180తో పాటు ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో డ్వాక్రా, అంగన్వాడీ మహిళలు, ఉపాధి కూలీలు, రైతులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అన్ని శాఖల అధికారులు, అనధికారులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు తదితరులు తరలి వెళ్ళిన వారీలో ఉన్నారు. సీఎం జగన్ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్‌గా జరిగిందని మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల గ్రామాలలో గల శాఖా గ్రంథాలయాలలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం జరిగింది. సంతగుడిపాడు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని సంతగుడిపాడు సొసైటీ అధ్యక్షుడు చింతగుంట అంజిరెడ్డి ప్రారంభించారు. రొంపిచర్ల శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, ఆయా శాఖా గ్రంథాలయ అధికారులు వెంకట్రావు, సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-తుళ్ళూరు : గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తుళ్లూరు శాఖ గ్రంథాలయ అధికారి గిరిధర్ కుమార్ అన్నారు. బుధవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన-పుస్తకాల ప్రాముఖ్యత'పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ జట్టుకు ఏఎంజి విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థ ఏఎంజి పాఠశాలకు చెందిన పాలపర్తి స్వాతి అనే విద్యార్థిని జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయింది. ఈనెల 11 నుంచి 13 తేదీ వరకు బాపట్లలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలు జరిగాయి. అండర్ 19 విభాగంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరఫున స్వాతితో పాటు ఏఎంజి జూనియర్ కళాశాల విద్యార్థిని అన్నలదాసు మాలతిలు పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ చూపిన పాలపర్తి స్వాతి బంగారు పతకం దక్కించుకుంది. అంతేకాకుండా ఆమెను జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. త్వరలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరగనున్న పోటీల్లో స్వాతి పాల్గొనున్నది. ఈ సందర్భంగా ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి అభినందించారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. అభినందించిన వారు ఏఎంజీ సీఏఓ మాసిలమని, ప్రధానోపాధ్యాయులు కే కృపాదానం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృప, పిఈటీలు రాజు, రాజేష్ తదితరులు ఉన్నారు.

పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్థానిక శాఖా గ్రంథాలయంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండో రోజైన బుధవారం రోటరీక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నిర్వహణలో కార్యక్రమాలు జరిగాయి. ఆ క్లబ్ అధ్యక్షులు కాపు వెంకట్రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అర్బన్ ఎస్ఐ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో పాటు లోకాజ్ఞానం కూడా అలవడుతుందన్నారు. గతంలో చందమామ పత్రిక చదవటం ద్వారా ఎందరో విజ్ఞానవంతులైన విషయాన్ని సురేష్ గుర్తు చేశారు. విద్యార్థులకు 'మాదక ద్రవ్యాల అవగాహన' అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. రోటరీ కార్యదర్శి వేమన రెడ్డి, తోటకూర వెంకట నారాయణ, డా.పివి సుబ్బారావు, దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి నాగుల్ మీరావలి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలెన్ని...కట్టిన సాగునీటి ప్రాజెక్టులెన్ని

ప్రత్తిపాటి పుల్లారావు



విశాలాంధ్ర-చిలకలూరిపేట: మళ్లీ మళ్లీ శంకుస్థాపనలు, వాయిదాల మీద వాయిదాలతో మభ్యపెట్టే ప్రచారాలు తప్ప చేతల్లో చిత్తశుద్ధిలేని జగన్ పాలనలో... అసలు ఇచ్చిన హామీలెన్ని? కట్టిన ప్రాజెక్టులెన్నో చెప్పాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. తన తండ్రి తలపెట్టిన జలయజ్ఞాన్ని పూర్తి చేస్తానని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా అటకెక్కించిన ఘనుడు జగన్ రెడ్డి అని ఎద్దేవాచేశారు. నాలుగున్నరేళ్లలో రెండంటే 2 ప్రాజెక్టులే పూర్తి చేసిన ఈ ముఖ్యమంత్రిని ఇంకా ఎలా నమ్మాలో వైసీపీ వాళ్లే చెప్పాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు. చిలకలూరిపేటలోని నివాసంలో బుధవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. పల్నాడు ప్రాంతంలో వరికపూడిశెల ప్రాజెక్టుకు జగన్ మూడోసారి ఉత్తుత్తి శంకుస్థాపన చేయడం కూడా దానికి నిదర్శనంగా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు ప్రాంతం నాలుగు దశాబ్దాల కలపై ఇన్నిసార్లు మోసం చేయడానికి మీకు మనసెలా ఒప్పుతోంది జగన్ అని ప్రశ్నించారు. ఇదే జగన్ ప్రతిపక్షంలో ఉండగా "అధికారంలోకి వచ్చిన 6నెలల్లో టెంకాయ కొడితే అభివృద్ధి అంటారు, ఎన్నికలకు ఇంకా 6 నెలలు ఉండగా శంకుస్థాపనలు చేస్తే దానిని మోసం అంటారు" అన్నారు. ఇప్పుడు జగన్ చేస్తున్న వాటిని ఎలా అర్థం చేసుకోవాలో కూడా ఆయనే చెప్పాలని చురకలు వేశారు. వరికపూడిశెల ప్రాజెక్టుకి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే 2019 ఫిబ్రవరి 6న రూ. 340 కోట్లతో పాలనా అనుమతులు కూడా ఇచ్చిన విషయాన్నీ ఈ సందర్భంగా ప్రత్తిపాటి గుర్తుచేశారు.

వరికపూడిశెల ప్రాజక్టు గురించి సీఎం చెప్పే మాటలన్నీ అబద్ధాలే...

జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర-నరసరావుపేట: వరికపూడిసెల ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి జగన్ చెప్పే మాటలన్నీ పచ్చి అబద్ధాలే అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నాలుగున్నర ఎల్ల తర్వాత సీఎం జగన్ కి వరికపూడిశెల ప్రాజెక్టు గుర్తొచ్చిందని, గతంలో అనేక సభల్లో ఆరు నెలల ముందు శంకుస్థాపన చేసే ఏ ప్రాజెక్టుని కూడా నమ్మకండి అని జగన్మోహన్ రెడ్డి తెలిపారని అన్నారు. ం ఎన్నికల కోడ్ రాబోతోందని ఎన్నికల సమయంలో కేవలం ఎన్నికల కోసమే వరికేపూడిశెల ప్రాజెక్టు శంఖుస్థాపన సీఎం జగన్ మోహన్ రెడ్డికి గుర్తొచ్చిందని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి పల్నాడు రైతులను నిలువునా మోసం చేయడానికే శంకుస్థాపన చేస్తున్నారని తెలిపారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ఇదే ప్రాజెక్టుని శంకుస్థాపన చేసి వదిలేసారని తరువాత టిడిపి ప్రభుత్వంలో యొక్క ప్రాజెక్టు కోసం రూ.340 కోట్లు విడుదల చేస్తే కనీసం ఒక్క రూపాయి కూడా ప్రాజెక్టు కోసం ఖర్చు పెట్టలేదని ధ్వజమెత్తారు. వరికపూడిసెల ప్రాజెక్టు గురించి చెప్పే అన్ని మాటలు పచ్చి అబద్దా లేనాని రాష్ట్రంలో పంటలు నిలువునా ఎండి పోతున్న కనీసం ముఖ్యమంత్రి ఎటువంటి చలనం లేకుండా ఉన్నారని అన్నారు. నరసరావుపేట నియోజక వర్గ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 200 ఎకరాలు కబ్జా చేసి, ఎకరం ఐదు కోట్ల చొప్పున గోపిరెడ్డి అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, రఫీ, తదితర నాయకులు పాల్గొన్నారు.

కేంద్రం విడుదల చేసిన గెజిట్‌ను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి: కృష్ణా జలాల పున పంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పద్ధతుల్లో ఉందని, ఈ నేపథ్యంలో గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితులకు తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20, 21 తేదీల్లో విజయవాడలో 30 గంటల నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు బుధవారం మంగళగిరి సిపిఐ పార్టీ కార్యాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలలో రైతాంగానికి నీరు అందక పంటలు నష్టపోయారని బీడు భూములగా మారిపోయాయని మండిపడ్డారు. భూములు ఎడారులుగా మారుతున్న వైసీపీ ప్రభుత్వానికి గానీ.. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గానీ కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతులు, ప్రజలు పట్ల సీఎంకు ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను తక్షణమే ప్రకటించాలని, యుద్ధ ప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నెల 20, 21 తేదీలలో విజయవాడలో నిర్వహించే 30 గంటల నిరసన దీక్ష లో రైతుల పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి తుడిమెళ్ల వెంకటయ్య, జవ్వాది సాంబ శివరావు, బుర్ల శ్రీనివాసరావు, గౌహర జానీ పాల్గొన్నారు.

ఆయుర్వేదం వల్ల సైడ్‌ఎఫెక్ట్ ఉండదు

ఉచిత వైద్య శిబిరంలో జిల్లా జడ్జి పార్థసారధి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆయుర్వేదం ఎంతో పురాతనమైన వైద్య విధానం అని, దీనిని జాగ్రత్తగా వాడితే ఎటువంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవని జిల్లా జడ్జి పార్థ సారధి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్, కేరళ పంచకర్మ స్పెషాలిటీ వారి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలు నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు వైద్య పరీక్షలు నిమిత్తం ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన సుమారు 315 మంది న్యాయవాదులకు ఉచిత నాడీ పరీక్షలు ఆయుర్వేద పద్ధతిలో చేసి రూ.25వేలు విలువ గల ఆయుర్వేద మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం జిల్లా జడ్జి పార్థసారధి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదం మంచి ఫలితాలు ఇస్తాయని అన్నారు. అడిషనల్ జడ్జి రాజగోపాల్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ద్వారా ఎన్నో సమస్యలకు మంచి పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ శిబిరం నందు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవికె సురేష్, చుక్కపల్లి రమేష్, డాక్టర్ ధనలక్ష్మీ, డాక్టర్ సుస్మిత, డాక్టర్ భాను కశ్యప్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ శ్రావణ్, మేనేజర్ మల్లీశ్వరి పాల్గొన్నారు.

18న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సమర్థనం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం సమర్థనం ట్రస్ట్ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తోంది అని ట్రస్ట్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక గోరంట్ల హెూసన్నా మందిరం ఎదురు ఉన్న సమర్థనం ట్రస్ట్ ఆఫీసు ప్రాంగణం నందు నవంబర్ 18వ తేదీ ఉదయం 09:30 నుండి వివిధ రకాల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు పాల్గొనే వారు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ చదివి 18 నుండి 35 సంవత్సరాలు వయసు కలిగిన విద్యార్థులు అర్హులని తెలిపారు. అన్ని వర్గాల నిరుద్యోగ యువతకు ఈ జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు పాల్గొనే వారు బయోడేటా, ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్హత ధృవ పత్రాలు తీసుకొని ఇంటర్వ్యూకి హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 6364867800, 6364867801, 6364867802 నెంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

పూర్వ విద్యార్థుల శ్రమదానం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో చాకలికుంట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల పూర్వ విద్యార్థులు శ్రమదానం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త చెదారమును తీసివేసి శుభ్రం చేసారు. అదే విధంగా పాఠశాల తరగతిగదులను కూడా శుభ్రం చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శంకరయ్య అనుమతితో శ్రమదానం చేసినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. తమ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు సేవాతత్పరతతో, శ్రమదానం చేయటం అభినందనీయమని అన్నారు.

ఎం.లక్ష్మి, కె.వెంకటలక్ష్మి రమణలకు 'మధర్ థెరీస్సా' అవార్డు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ విద్యార్థులు ఎం.లక్ష్మీ, కె.వెంకట లక్ష్మీ రమణలకు 'మధర్ థెరిస్సా' అవార్డును బహూకరించారు. అన్ని రంగాల్లో వారు చూపిన ప్రతిభ, వ్యక్తిత్వం ఆధారంగా ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వై.చందు, బి.వెంకట రమణలు ఈ అవార్డు కింద వెయ్యి నూట పదహార్లు క్యాష్, మెమెంటో, సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాస్, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ టీ.వి.రత్నారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి.శివరామయ్య, పి.శంకరరావు, పీసీ చైర్మన్ జీ.శ్రీనివాస, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు మాజీ ఎంపీపీ, జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్వివిఎస్ వరప్రసాద్ పెద్ద కుమారుడు ఫణితేజ వివాహానికి టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి ఈనెల 16వ తేదీ రాత్రి గుంటూరులోని శ్రీ కన్వెన్షన్లో జరిగే వివాహానికి ఆహ్వానించారు. హైదరాబాదులోని నారా చంద్రబాబు నాయుడు నివాసంలో కలిసినట్లు వరప్రసాద్ బుధవారం తెలిపారు. చంద్రబాబు నాయుడు కలిసిన వారిలో టిడిపి రాష్ట్ర నాయకులు గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి వరప్రసాద్ కుమారులు ఫణితేజ, కృష్ణ తేజలు ఉన్నారు.

అన్నసత్రం నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద దాతల సహకారంతో సుమారు 80 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న అన్నదాన సత్రాన్ని బుదవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి, అధికారులు, దాతలు కలిసి పరిశీలించడం జరిగింది. దాతలు దేవతి భగవన్నారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 23 ముక్కోటి ఏకాదశి నాటికి పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తీసుకొస్తామని అన్నారు.

ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమే : మంత్రి మేరుగ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పడ్డ సంఘాలు ప్రభుత్వానికి వారధులని, వాటి ద్వారా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకోవడానికి మార్గం ఉంటుందన్నారు. ఈ నెల 19న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రెండవ వార్షికోత్సవం జరగనుంది. ఈ మేరకు బుధవారం మంత్రి సంఘం రెండవ వార్షికోత్సవానికి సంబంధించిన పోస్టర్ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. పోస్టర్ ఆవిష్కరణలో సంఘం కార్యదర్శులు కొండారెడ్డి, కొండపల్లి శ్రీనివాసరావు, రమణారెడ్డి పాల్గొన్నారు.

పత్తి పంటను మార్కెట్ యార్డులో విక్రయించాలి

: ఎమ్మెల్యే నంబూరు

విశాలాంధ్ర-క్రోసూరు: రైతుల తాము పండించిన పత్తి పంటను క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అమ్ముకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు రైతులకు తెలియజేశారు. బుధవారం పత్తి కోనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన పత్తి బోరాలను అందుబాటులో ఉంచాలని శాసనసభ్యులు శంకర్రావు రైతులకు విజ్ఞప్తి చేశారు. క్వింటా పత్తి ధర రూ.7200గా నిర్ణయించడమైనదని ప్రతి ఒక రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పంట లాభాలను నేరుగా పొందాలని కోరారు. దళారులకు పంటను అప్పజెప్పడం ద్వారా మోసపోవద్దని ప్రతి ఒక్క రైతు కూడా తమ "ఆధార్" కార్డు "పాసు పుస్తకాలను" వెంట తెచ్చుకోవాలని, "బ్యాంకు పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను కొనుగోలు కేంద్రంలో సిసిఐ వారు కొనుగోలు చేసిన పక్షంలో వారికి అందజేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఈద సాంబిరెడ్డి, రావెళ్ల శ్రీధర్ బాబు, డైరెక్టర్ ఖాదర్, క్రోసూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు అనుముల కోటిరెడ్డి, జిల్లా వైసీపీ నాయకులు తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, దేశి రెడ్డి సత్యనారాయణ రెడ్డి, కత్రం శంకర్ రెడ్డి, యార్డు కార్యదర్శి శంకర్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా పత్తిని యార్డుకు తెచ్చుకోవాలని కేవలం నాణ్యమైన పత్తిని తేవాలని ఎక్కడైనా సమస్యలు సంభవిస్తే వెంటనే తనకు తెలియజేయాలని కోరారు.

విప్లవ స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్వాతంత్ర్య సమర యోధుడు, అడవిజాతి ప్రజల కోసం పోరాటం చేసి వారిలో విప్లవ స్ఫూర్తిని నింపిన బిర్సా ముండా జయంతి కార్యక్రమం పట్టణంలోని పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్‌లో గల మెడికల్ హాలు నందు బుధవారం ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. గిరిజన జాతీయ ఉద్యమ నాయకులైన బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్, ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు, మాజీ సైనిక ఉద్యోగులు కె.మంత్రు నాయక్, పట్టణ అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దేవర డేవిడ్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు సలికినిడి నాగరాజు, నాయకులు, కుంభ వెంకటేశ్వర్లు, షేక్ సుభాని, చుండూరి ఆనంద్ బాబు, అనంతవరం రాము తదితరులు పాల్గొన్నారు.

కుసుమ శ్రీదేవికి ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిషత్ అధికారి కుసుమ శ్రీదేవి పదోన్నతిపై జిల్లా పంచాయతీ అధికారిగా వెళ్లడంతో బుధవారం ఆమెకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మండల ప్రజాపరిషత్, గ్రామ పంచాయతీ, సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానిక జంపాల కల్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ముందుగా కుసుమ శ్రీదేవి, పార్థసారథి దంపతులను సిటీ బస్టాండ్ సెంటర్ నుంచి పూలతో ఘన స్వాగతం పలికారు. తదుపరి కల్యాణ మండపానికి చేరుకోగా ఎంపీడీవో దేవరపల్లి వీరయ్య అధ్యక్షతన సమావేశం జరిపారు. అనంతరం దంపతులను శాలువాలు కప్పి, గజమాలతో సన్మానించారు. తొలుత ఎమ్మెల్యే ఆర్కే శ్రీదేవి తల్లిని సాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్కే మాట్లాడుతూ మహిళలను గౌరవించి వారిని అర్థం చేసుకునే రోజునే మహిళా సాధికారత అనేది వస్తుందన్నారు. అనంతరం కుసుమ శ్రీదేవి మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా తనకు గౌరవం దుగ్గిరాల మండలంలో లభించిందని, ప్రతి మనిషికి దేవుడు ఏది ఇస్తే అది స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపావాణి, జడ్పిటిసి సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, ఈఓపీఆర్డీ పీ.శ్రీనివాసరావు, గ్రామాల సర్పంచ్ బాణావత్ కుషీబాయ్, పలుకూరి మేరీమ్మ, షేక్ అజీజూన్, కొండూరు సుధారాణి, ఉన్నం ఝాన్సీ, బోల్ల శ్రీనివాసరెడ్డి, పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక శాఖ గ్రంథాలయములో బుధవారం గ్రంథాలయ అధికారి పులిబండ్ల వేణు గోపి ఆధ్వర్యంలో రెండవ రోజు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రంథాలయములో వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తొలత విద్యార్థులు, పాఠకులతో కలిసి గ్రంథాలయములో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబార్డినేటర్ మాచర్ల మెర్సి, షేక్ అబ్బాస్ మాష్టర్, పాఠకులు మొగిలి రంగయ్య, ఆచారి, యెల్లెబోయిన రాధ, ఆత్మకూరు పుస్తక పంపిణీ కేంద్రం నిర్వాహకులు శ్రీను, స్వీపర్ బాబురావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాటల పోటీలు

విశాలాంధ్ర-అమరావతి: దేశం కోసం పోరాటం చేసి అసువులు బాసిన అమరవీరుల చరిత్రతో కూడిన దేశ శాస్త్రీయ సాంస్కృతిక పదజాలంతో రూపకల్పన చేసిన దేశభక్తి గీతాలను బుధవారం అమరావతిలోనే శాఖ గ్రంథాలయంలో 56వ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల ద్వారా పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం బుక్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమరావతి శాఖ గ్రంథాల ఇన్చార్జి ఎం వెంకయ్యమ్మ నాయకత్వం వహించగా వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు.

విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర-ఈపూరు: క్రీడల్లో చురుకుగా ఉన్న విద్యార్థులు చదువులో కూడా ముందంజలో ఉంటారని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రథమ సంవత్సరం బీపీఈడి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని కిన్నెర శాంత కుమారి చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజీ నందు జరిగిన అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలలో విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికైందని ఈనెల 20వ తేదీన తమిళనాడులోని అలగప్ప యూనివర్సిటీ కరైకుడి నందు జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టు తరఫున తమ కళాశాల విద్యార్థిని శాంతకుమారి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు బుధవారం తెలిపారు. అనంతరం విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికైన కళాశాల విద్యార్థిని కిన్నెర శాంత కుమారిని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్, ఎం సురేష్ కుమార్, ఎం దాసు తదితరులు అభినందించారు.

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఈపూరు : విద్యార్థులు వీలైనంత వరకు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎ.రామ తులసి కోరారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను బుధవారం ఆమె ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈపూరులో గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీని చేపట్టారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ రామ తులసి మాట్లాడుతూ సమాజంలో మహనీయులు అందించిన స్ఫూర్తితో విజ్ఞా నం గ్రంథాయాలు అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి శ్రీనివాసరావు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుష్ వైద్య శిబిరం

విశాలాంధ్ర-నూజెండ్ల : ధన్వంతరి జయంతి మాసోత్సవాలలో భాగంగా ఆర్.శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్య అధికారి ఆధ్వర్యంలో

బుధవారం మండలం లోని ములకలూరు ఆయుష్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ డబ్ల్యు నందు ఉన్న 27మంది పిల్లలను సమావేశపరచి 'ప్రతి దినం- ప్రతి ఇంటా ఆయుర్వేదం' అనే కార్యక్రమం గురించి తెలియజేశారు. మన ఆరోగ్యం గృహ వైద్యంతోనే సాధ్య పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వప్న, ఏఎన్ఎం మహాలక్ష్మ, అంగన్వాడి టీచర్ దేవి, ఆశా కార్యకర్త, ఆయుష్ సిబ్బంది గంగమ్మ పాల్గొన్నారు.

జగన్ పర్యటనతో ప్రయాణికుల ఇక్కట్లు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పల్నాడు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన వలన ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అర్టిసి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులుపడ్డారని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉన్న బస్సులలో అత్యధికంగా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికే కేటాయిం చడంతో ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఎదురైందని విమర్శించారు. ఉదయం నుంచే సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని ఆర్టీసీ బస్ స్టాప్‌లో 100ల సంఖ్యలో ప్రయాణికులు గంటల కొలది వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇది అధికార దుర్వినియోగం కాదా? అని దివ్వెల శ్రీనివాసరావు ప్రశ్నించారు. భవిష్యత్‌లో ప్రయాణికులు ఇబ్బందులు పడే పనులు ఆర్టీసీ అధికారులు చెయ్యకుండా ముందస్తు ప్రకటన చేయాలని కోరారు.

కారుమంచి సొసైటీలో సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: సహకార సంఘాలు రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తాయని ఈపూరు మార్కెట్ యాడ్ చైర్మన్ చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. కారుమంచి సహకార సంఘం ఆధ్వర్యంలో బుదవారం అఖిలభారత 70వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సొసైటి చైర్మన్ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కారుమంచి సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు మాట్లాడుతూ సహకార సంఘాలు ,రైతులు పరస్పరం సహకరించుకుంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ అధికారి పి.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నర్రా సురేంద్ర బాబు, ఆడిటర్ కె.రవిబాబు, సొసైటీ సిఈఓ యేరువ వెంకట వెంకటనారాయణ, సంఘ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

తోపుడుబండ్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో బుధవారం తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో చిరు వ్యాపారం చేసుకొనే షేక్ కాశింబి, మూడవత్ చంద్, గద్దం సాంబయ్యకి మూడు తోపుడు బండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ ఉన్నారు.

అయ్యప్పలకు అన్నదానం

ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర-పర్చూరు: అయ్యప్ప మాలధారణ భక్తులకు స్థానిక శ్రీఅద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం నుండి డిసెంబరు 15 వరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలో ఏలూరి పాల్గొన్నారు. వీరివెంట అయ్యప్పస్వాములు ఉన్నారు.

మిరప పంటలో వైరస్ నివారణకు పసుపు అట్టలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: మిరప పంటలో వైరస్ నివారణకు జిగురు పూచిన పసుపు అట్టలు ఏర్పాటు చేయాలని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ సిహెచ్ అప్పారావు తెలిపారు. మండలంలోని నూతలపాడు వద్ద బుధవారం మిరప పంటలను పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన కలిగించారు. వీరివెంట శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

పుస్తకపఠనంతో విజ్ఞానాభివృద్ధి

విశాలాంధ్ర-పర్చూరు: విద్యార్థులు పుస్తక పఠనం చేయటం వలన విజ్ఞానాభివృద్ధి జరుగుతుందని మండల విద్యాధికారి వెంకటరామయ్య తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాలలో భాగంగా పుస్తకపఠనంపై అవగాహన కలిగించారు. వీరివెంట గ్రంథపాలకుడు గుడిపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

మానవత్వం ఉన్న మహామనిషి కృష్ణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ ప్రథమ వర్ధంతి వేడుకలను చీరాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సలాం మాట్లాడుతూ తెలుగు సినీ ఇండస్ట్రీలో మానవత్వపు మహామనిషిగా కృష్ణ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారన్నారు. అల్లూరి సీతారామరాజు సినిమాతో తెలుగు సినీ ప్రేమికుల హృదయాలు గెలుచుకున్నారని ఏలూరు ఎంపీగా ఆయన ప్రజలకు చేసిన సేవలు తమకు స్ఫూర్తి నిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సలాం, బొనిగల యోహాన్, బందరు మిఠాయి వెంకటేశ్వర రావు, వదూద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేద ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు.

మాదకద్రవ్యాలతో నాడిమండలం దెబ్బతింటుంది

విశాలాంధ్ర -చీరాల : మాదకద్రవ్యాలు తీసుకోవడం ద్వారా నాడిమండలం దెబ్బతిని శరీరంలోని అవయవాలన్ని దెబ్బ తింటాయని వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. బుధవారం 56వ జాతీయగ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శాఖా గ్రంథాలయం చీరాల పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ధనమ్మ పుస్తక పఠనంద్వారా ఎంతో జ్ఞానం సంపాదించు కోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యత మాదకద్రవ్యాలపై యువత పాత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన నియోజకవర్గ సమన్వయకర్తగా ఊసా రాజేష్

విశాలాంధ్ర - వేమూరు : జనసేనపార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్తగా వేమూరు మండల పార్టీ అధ్యక్షుడు ఊస రాజేష్‌ను నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. జనసేన, తెలుగుదేశంపార్టీ సమన్వయ కమిటీ సమా వేశాలలో పాల్గొనేందుకు రాజేష్‌ను సమన్వయ కర్తగా నియ మించినట్లు రాజేష్ తెలియజేశారు. తన నియమకానికి కృషిచేసిన పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్‌కు పార్టీ నాయకులకు ఊస రాజేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

స్టెప్ ఉచిత వక్త శిక్షణలో పాల్గొనండి

విశాలాంధ్ర -చీరాల : విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, తల్లిదండ్రులువారున్నా రంగములో శక్తివంతులుగా తయారవ్వాలంటే మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరమని స్టెప్ రాష్ట్ర సమితి నాయకులు యర్రాకుల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం చీరాల స్టెప్ కార్యాలయంలో ఉచిత వక్త శిక్షణ కార్యక్రమం గురించి మాట్లాడుతూ స్టెప్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నవంబర్ 17,18, 19 తేదీలలో ఉచిత వక్త శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతితో పాటు మెటీరియల్స్ సర్టిఫికెట్స్ అందజేస్తామని ఈ శిక్షణ శిబిరంలో పాల్గొని మంచి పబ్లిక్ స్పీకర్‌గా తయారు అయ్యే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణలో పాల్గొన దలచినవారు చరవాణి 9059139143 నెంబర్‌ను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం

కలెక్టర్ రంజిత్ భాష

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమమే జగనన్నకు చెబుదాం కార్యక్రమమని జిల్లా పాలనాధికారి రంజిత్ భాష అన్నారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై 66 అర్జీలను కలెక్టర్‌కు అందించారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగడం లేదని తమ దృష్టికి వచ్చిందని దానిపై పంచాయితీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అనారోగ్యం మారిన పడుతుంటే చూస్తూ ఉండటం మంచి పద్ధతి కాదని తక్షణమే పారిశుధ్య పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డు పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నప్పటికీ మరలా మరలా వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని వాటి పరిష్కారానికి గ్రామస్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం 279 అర్జీలు రాగా వాటిలో 19మాత్రమే ఒకే సమస్యపై మరలా మరలా వస్తున్నాయని వాటిని ఎందుకు పరిష్కరించలేక పోతున్నారని అధికారులను వివరణ అడిగారు. అంబేద్కర్ సెంటర్లో 32 సంవత్సరాలుగా ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణ పనుల పేరిట తొలగించవద్దని స్థానిక అంబేద్కర్ యూత్ సభ్యులు కలెక్టర్‌కు అర్జీని సమర్పించారు. దీనిపై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు ఎంపీపీ మతి దివాకర రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియ జిల్లాలో శరవేగంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన చాంబర్లో జరిగింది. ఓటర్ల సవరణ జాబితాలో పేర్లు, చిరునామాల మార్పు, సవరణల కోసం జిల్లాలో ఒక లక్ష 30వేల 656 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 95,897 దరఖాస్తులు విచారణ పూర్తి కాగా, వివరాలన్నీ ఆన్ లైన్‌లో నిక్షిప్తం చేశామన్నారు. 86శాతం దరఖాస్తులు విచారణ పూర్తి చేయడంతో రాష్ట్రంలో రెండో స్థానంలో బాపట్ల జిల్లా నిలిచినట్లు తెలిపారు. మిగిలిన 18,647 దరఖాస్తులు ఆన్ లైన్‌లో పొందుపరచాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో అత్యంత వేగంగా పారదర్శకతతో కొనసాగుతుందన్నారు. ఈవీఎం, వివిప్యాట్స్, కంట్రోల్ యూనిట్ యంత్రాల మొదటి దశ పరిశీలన ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో పనిచేయకుండా మిగిలిపోయిన యంత్రాలను బెంగళూరుకి పంపాలన్నారు. బిఎల్ కంపెనీ నుంచి ఇంజినీర్లు వస్తున్నారని, అత్యంత పటిష్టమైన భద్రతతో వాటిని తరలిస్తున్నామని ఆయన వివరించారు. 18నుంచి 19 సంవత్సరాల వయస్సు నిండిన వారంతా ఓటర్ల జాబితాలో నమోదు కావాల్సి ఉందన్నారు. వారి సంఖ్య రెండు నుంచి మూడు శాతం నమోదు జరగాల్సి ఉండగా కేవలం ఒక్క శాతం కంటే తక్కువగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకు అర్జీల స్వీకరణ కొన సాగుతుందన్నారు. సమా వేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, బిజెపి నాయకులు కె.వి రామకృష్ణ, బిఎస్పి నాయకులు కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయాలతోనే గ్రామ స్వరాజ్య స్థాపన : ఎమ్మెల్యే కోన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపించాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయాల వ్యవస్థకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. బుధవారం మండలంలోని సంగుపాలెం కోడూరు గ్రామంలో నూతన సచివాలయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రారంభించారు. మొదటగా మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జండా ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గర చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఎన్నో రోజులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన అవ్వని పనులు ఇప్పుడు తమ గ్రామంలో ఎక్కువ కాలం తిరగకుండ చేయించుకోవచ్చున్నారు. సుమారు 11మందికి పైగా సిబ్బంది అనేక శాఖలకు చెందిన వారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ వ్యవస్థ ద్వారా గ్రామాల అభివృద్ధి త్వరిత గతిన జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. మేనిఫెస్టోని భగవత్ గీత, ఖురాన్, బైబిల్‌గా భావించే పార్టీ వైసీపీ అన్నారు. అన్ని అంశాలు నవరత్నాల రూపంలో అమలు చేసి గ్రామాల అభివృద్ధికి, ప్రజల అభివృద్ధికి దోహద పడింది వైసీపీ వలనేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లీలా శ్రీనివాసరెడ్డి, దేవేంద్ర రాజు, హుస్సేన్, బడుగు ప్రకాష్, గంగయ్య, ఎనికేపల్లి శివకుమారి, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ఎంపీడీఓ శేషామాంబ, ఈఓపిర్డ్ పద్మజ, కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

దళితులకు 45 సంవత్సరాలకే పింఛన్ ఇప్పించండి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : కొన్నివేల సంవత్సరాల నుండి భారత దేశంలో నివసిస్తూ దేశ మూల వాసులమై ఉండి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన మాల కులస్తులకు 45 సంవత్సరాలకే పింఛన్ అందజేయాలని ప్రముఖ న్యాయవాది, దళిత హక్కుల ఉద్యమ నేత కర్రా ప్రతాప్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాషాను కోరారు. బుధవారం చెరుకుపల్లిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జగన్ అన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్‌ని కలిసి ఆంధ్రప్రదేశ్‌లో మాల కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. మాల జాతి యొక్క జీవన విధానాన్ని గమనించి కుటుంబంలో పెద్దకు 45 సంవత్సరాలకే సామాజిక పింఛన్ ఇప్పించాలని కోరారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా మాల కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎం జగన్మోహన్ రెడ్డికి చేరవేసి మాల కులస్తుల విన్నపాన్ని పరిశీలించి తగు న్యాయం చేయాలని న్యాయవాది కర్రా ప్రతాప్ కలెక్టర్‌ను కోరారు.

జనసేన టీడీపీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - చీరాల : జనసేన, టీడీపీ సమిష్టిగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేస్తామని ఆమంచి శ్రీనివాసరావు(స్వాములు), మద్దులూరి మాలకొండయ్యాలు అన్నారు. బుధవారం చీరాల టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య, జనసేన రాష్ట్ర నాయకులు ఆమంచి శ్రీనివాసరావులు మాట్లాడుతూ రెండు పార్టీలు సమిష్టిగా పనిచేసేందుకు కేడర్, ప్రణాళికలు రచించేందుకు సమావేశం నిర్వహించామన్నారు. చీరాలలో టీడీపీ ఇంచార్జిగా వచ్చాక అధికార పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో అందరికి తెలుసని, ఇవాళ టీడీపీ, జనసేన మైత్రితో వైసీపీకి చెల్లు చీటి ఇచ్చినట్టేనన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని కక్ష సాదింపు చర్యలతో టీడీపీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని తెలిపారు.

విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్‌సి అకాడమీ భారత ప్రభుత్వ సంస్థ మినిస్ట్రీస్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థతో విద్యార్థినిలకు స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ కోసం అవగాహన ఒప్పందం కుదుర్చు కున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ సిఎస్‌సి అకాడమీ ప్రతినిధులు ద్వారా యు.జి చేస్తున్న ఎస్టి, ఎస్సీ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల విద్యార్థినులకు నైపుణ్య శిక్షణ పై అవగాహన జరుగుతుందన్నారు. డిగ్రీతో పాటు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండడం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి అకాడమీ ప్రతినిధులు రామ్మోహన్రావు, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర- మార్టూరు : బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మార్టూరు శాఖ గ్రంథాలయం నందు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూట్ మెర్సి బాయ్, తెలుగు ఉపాధ్యాయులు చిట్టి శ్రీనివాసరావు గ్రంథాలయ పాలకులు పి.జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కలసి పోరాడుదాం..వైసీపీ మెడలు వంచుదాం

– వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : టిడిపి, జనసేన ఒక్కటిగా కలిసి ఐక్యంగా పోరాడుదాం వైసిపి నాయకుల మెడలు వంచుదాం అని టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పిలుపు నిచ్చారు. పట్టణంలోని ఎం.ఎస్.ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన ఆత్మీయ సమావేశంను నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, జనసేనపార్టీ కో-ఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ ఇరుపార్టీ నాయకులుతో కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో అరాచక పాలన కొనసాగిస్తున్న వైసిపీ పార్టీ మెడలు వంచడానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. సానుభూతితో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 17వ తేది నుండి భవిష్యత్ గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు సమన్వయతో నిర్వహిస్తామన్నారు. జనసేన, టిడిపిలు రాబోయే ఎన్నికలలో కలసి పని చేసి విజయం సాధించాలన్నారు. జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ నామన వెంకట శివన్నా రాయణ మాట్లాడుతూ సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టటానికి జనసేన పార్టీ, టిడిపి కలిసి పనిచేస్తాయన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల బండి లాగే పోటీలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల పశు పోషకుల ఆధ్వర్యంలో ఆరుంబాక భవానిపురంలో బుధవారం ఎద్దుల బండిలాగే పోటీలు రైతులు ఆనందోత్సవాలతో నిర్వహించారు. ఈ పోటీలలో మండలానికు చెందిన వివిధ గ్రామాల నుండి 12జతల ఎద్దులు ఈపోటీలో పాల్గొన్నాయి. ఆద్యంతం ఆసక్తిగా జరిగిన పోటీలలో రాంబట్ల వారిపాలెం గ్రామానికి చెందిన కుంచెల శివారెడ్డి ప్రథమ బహుమతి పొందగా, రాజోలు గ్రామానికి చెందిన తాతా నాగబాబు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. వ్యాసం చైతన్య ఎద్దులు మూడో స్థానంలో నిలవగా నాలుగవ స్థానంలో జజ్జర సాంబశివరావు ఎద్దులు నిలిచాయి. కొఠారి వరప్రసాద్ ఎద్దులు ఐదో స్థానంలోనూ, మత్తి శివరామకృష్ణ ఆరో స్థానంలోనూ, కావూరుకు చెందిన కడియాల వెంకటేష్ ఎద్దులు 7 స్థానంలోనూ నిలిచాయి. వీరికి స్థానిక దాతల సహాయ సహకారాలతో నగదు బహుమతిని అందించారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఎద్దుల జతకు దాణా గిన్నెలను కరణం పున్నయ్య అందించారు. ఈ పోటీలను తిలకించేందుకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.

ఓటర్ల జాబితా అవకతవకలపై కలెక్టర్‌కు వర్మ ఫిర్యాదు

విశాలాంధ్ర - బాపట్ల : అక్టోబర్ 27వ తేదిన ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఇంచుమించు 2000పైన చనిపోయిన వారి ఓట్లు 2000 కుపైగా డుప్లికేట్ ఓట్లు జీరో డోర్ నెంబర్ మీద వున్న ఓట్లు ఒకే ఇంటి డోర్ నెంబర్ మీద 10 కంటే ఎక్కువ ఉన్న ఓట్లు ఉన్నాయని తెదేపా ఇన్‌ఛార్జ్ నరేంద్ర వర్మ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు ఫిర్యాదు చేశారు. బుధవారం కలెక్టర్ కలిసి ఓటర్ల జాబిత తయారీలో జరిగిన అవకతవకలపై చర్చించి, చనిపోయిన వారి ఓట్లను డుప్లికేటే ఓట్లు జీరో డోర్ నెంబర్ ఓట్లు ఒకటే డోర్ నెంబర్ మీద ఉన్న ఓట్లు మీద విచారణ జరిపి వాటిని తొలగించాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో బాపట్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఫరీద్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని నిజాంపట్నం శాఖ గ్రంథాలయ అధికారి ఎస్.విజయలక్ష్మి అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం నిజాంపట్నంలోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థులచే పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనంతోనే విజ్ఞానవంతులుగా మారతారని చెప్పారు. ప్రస్తుత రోజుల్లో విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు, ఇంటర్నెట్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసు కుంటున్నారని, వాటికి ఎంత దూరం ఉంటే అంత మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్స్ కొల్లిపర శ్రీనివాసరావు, షేక్ తాజుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - రేపల్లె : మాదక ద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఖలీలుల్లా అవగాహన కల్పించారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని స్థానిక మాటూరి రామారావు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం విద్యార్థులకు నీతి కథలు రాయటంపై పోటీలను నిర్వహించారు. ఖలీలుల్లా మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.సుభాష్ చంద్రబోస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : దగ్గుమల్లి దీనభాస్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గుండాల నీలాంబరం సతీమణి కీర్తిశేషులు గుండాల రవి కుమారి జ్ఞాపకార్థం ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కోన రఘుపతి చేతుల మీదుగా వృద్ధులకు, వితంతు వులకు 220 మందికి రగ్గులు పంపిణీ చేశామని దగ్గుమల్లి కెనడీ తెలిపారు. ఆంధ్ర కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు విజయ డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు మాకు నేర్పిన నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు బైబిల్ సూక్తి స్ఫూర్తితో ప్రతి సంవత్సరం మా తల్లి జన్మదిన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి టౌన్ ప్రెసిడెంట్ కాగిత సుధీర్ బాబు, గ్లోబల్ తెలుగు మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ గద్దె లివింగ్స్టన్, గుండాల సాల్మన్ రాజు, వినోద్ ఆశ జయరాజ్, విమల్ స్వర్ణరాజు, బిల్లా స్టాలిన్, గాబ్రియేలు, పెరికల జోసెఫ్, మోటాను వెంకటస్వామి, యాతం బాబురావు, తురిమెళ్ళ అమేశ్వరరావు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఆటోను తప్పించబోయి బోల్తా పడిన ఇసుక లారీ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలోని హైదర్‌పేట కాలువ వద్ద బిఎస్పిపిఎల్‌కు చెందిన లారీ ప్రమాదంలో లారీ బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న ఆటో సడన్‌బ్రేక్ వేయడం వలన ఆటోను తప్పించబోయి ఇసుకలోడుతో వెళుతున్న లారీ డ్రైవర్ ఒక్కసారిగా పక్కకు తిప్పటంతో లారీ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి హాని జరగలేదని స్థానికుల తెలిపారు.

పశు ఆరోగ్య సంరక్షణ కార్డులతో ఎన్నో ఉపయోగాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పశు ఆరోగ్య సంరక్షణ కార్డులతో పశుపోషకులకు ఎన్నో ఉప యోగాలు ఉన్నాయని జెడి ఎం.హనుమంతరావు అన్నారు. బుధవారం స్థానిక గుళ్ళపల్లిలో ఏర్పాటుచేసిన కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పొందడం ద్వారా పశువులలో వచ్చే ఆరోగ్య సమస్యలు పశువుల పాల ఉత్పత్తి ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని దీనివలన మండలంలోని పాల ఉత్పత్తి సమగ్రంగా తెలుసుకునే వీలవుతుందన్నారు. అనంతరం పశుపోష కులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్ను కోటేశ్వరరావు జెడి, స్థానిక పశు వైద్యాధికారి ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

జంగిల్ క్లియరెన్స్ చేసుకుంటున్న రైతులు

విశాలాంధ్ర-తుళ్లూరు: అమరావతి రాజధాని ప్రాంతంలోని బుధవారం ఎన్-14 రోడ్డుకు ఇరువైపులా కంప బాగా పెరిగిపోవడంతో రోడ్డు మూసుకుపోయింది. తుళ్లూరు రావడానికి విజయవాడ అమరావతి రోడ్డు బాగా గుంతలు పడటంతో దొండపాడు, అబ్బరాజుపాలెం గ్రామస్తులు నిత్యవసరాలకు ఎన్-13 రోడ్డు ద్వారా తుళ్లూరు వెళ్లి వస్తున్నారు. వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత సిఆర్డిఏ పరిధిలోని రహదారులన్నీ అధ్వానంగా తయారయ్యాయి. సీఆర్‌డీఏ అధికారులు ఎటువంటి మరమ్మతులు చెయ్యకపోవడంతో రైతులు కొంతమంది తమ సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో జంగిల్ క్లియరెన్స్ చేసుకున్నారు.

శ్రీలక్ష్మీనరశింహస్వామివారి దేవస్థానం -సింగరకొండ

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా అద్దంకి మండలం సింగరకొండపై వేంచేసియున్న శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం యొక్క ఈక్రింది పనులకు గాను 5వతరగతి రిజిష్టర్ సివిల్ కాంట్రాక్టుల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనికిగాను **ది.16-11-2023 ఉదయం 10 గంటల నుండి 28-11-2023 సాయంత్రం 5-00గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడును. ది.29-11-2023 ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5-00గంటల వరకు టెండర్లు ఇవ్వబడును.** టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్టుగాగాని నగదు చెల్లించి రశీదు జతపరచవలెను. సీలు కవర్లు **ది.30-11-2023 ఉదయం 10-00గంటల వరకు** సదరు కార్యాలయం నందు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం **4-00గంటల వరకు** కార్యనిర్వహణాధికారివారి కార్యాలయం నందు ఎగ్జిక్యూటివ్ దేవాదాయశాఖ వారిచే టెండర్లు తెరవబడును.

వ. నెం.	పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూల్ ఖరీదు	పనిపూర్తి చేయుకాలం
1.	పొంగలి షెడ్ గదుల నిర్మాణమునకు హిల్ ఏరియాను లెవలింగ్ చేయుట	50,000/-	5,000/-	1,000/-	రెండు నెలలు

ఏకారణం చేతనైనను కారణం తెలపకుండా టెండర్లు తిరస్కరించు అధికారం కార్యనిర్వహణాధికారికి కలదు.

సం/- కార్యనిర్వహణాధికారి

గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలని సమరసత సేవ ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమ శంకర్ రావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తూనుగుంట్ల శ్రీనివాసరావు, సమరస సేవ ఫౌండేషన్ మోటివేటర్ కే.గౌరీ శంకర్ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం పిట్టలవానిపాలెం శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించేది గ్రంథాలయాలని ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివినప్పుడే విజ్ఞానం పెంపొందుతుందని చెప్పారు. గ్రంథాలయ పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మోర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాలు

విశాలాంధ్ర, తెనాలి : చిల్డ్రన్స్ ఫిల్మం సొసైటీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవం బుధవారం కొనసాగింది. తొలి ప్రదర్శనగా ది.ఛాంపియన్ ప్రదర్శించారు. దడా, మిస్టర్ బోన్స్ చిత్రాలు వరుసగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ సొసైటి అధ్యక్షులు డా.రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ గురువారం ఉదయం బుర్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూల్‌లోని ఫిల్మం థియేటర్లో జరుగుతున్న చిత్రోత్సవంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. బింబిసారా ఫేమ్ బేబీ శ్రీదేవి, ఈటివి మనసు మమత సీరియల్ ఫేమ్ శ్రీదివ్య, భగవత్‌కేసరి ఫేమ్ మాస్టర్ పుష్కర్, నంది అవార్డు గ్రహీత, పాటల రచయిత, దర్శకుడు డాడి శ్రీనివాస్ తదితరులు హాజరవుతారని చెప్పారు. సొసైటి కార్యదర్శి బొల్లిముంత కృష్ణ, లలితానంద్, మురళి, చిన చౌదరి, దర్శకుడు కనపర్తి రత్నాకర్, మునిపల్లి శ్రీకాంత్‌లు పర్యవేక్షించారు.